నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

మంగళవారం 7 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 7, 2023 | KARIMNAGAR | పేజీలు PAGES : 16

## నేడు పెద్దపల్లి జిల్లాకు

# గులాబీ బాస్



- మంథని, పెద్దపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలకు హాజరు
- పెద్దసంఖ్యలో తరలిరానున్న ప్రజలు
- రెండు నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- సభా స్థలాలను పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థులు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్
- విజయవంతం చేయాలని శ్రేణులు, ప్రజలకు పిలుపు

.. 2లో

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మంగళవారం జిల్లాకు రానున్నారు. మంథని, పెద్దపల్లిలో పార్టీ అభ్యర్థులు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మంథని–గోదావరిఖని ప్రధాన రహదారి వెంట భారత్ పెట్రోల్ పంపు సమీపంలో, పెద్దపల్లి జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో సభలు జరగనున్నాయి. కాగా, ఒక్కో సభలో సుమారు 50 వేలు పైగా ప్రజలు రానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు ఆ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

- పెద్దపల్లి, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ)



పెద్దపల్లిలో సిద్ధమవుతున్న సభా వేదిక

## కాంగ్రెస్ వస్తే కుక్కలు చింపిన విస్తరే



గంగాధర: గర్శకుర్తిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌ను గజమాలతో సన్మానిస్తున్న గ్రామస్తులు

- అభివృద్ధి చేసే కేసీఆరా.. అబద్ధాల కాంగ్రెస్సా..?
- ఆలోచించి ఓటు వేయండి
- గర్శకుర్తి మండల ఆకాంక్షను నెరవేర్చుతాము
- జనవరిలోనే బతుకమ్మ చీరలకు ఆర్డర్ ఇస్తాము
- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- కారుకు ఓటేసి.. రైతు రాజ్యానికి జై కొట్టండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గర్శకుర్తిలో ఎన్నికల ప్రచారం .. 3లో





కరీంనగర్: యువగర్జన సభకు హాజరైన యువత, మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

## భవిష్యత్ తరాల కోసం

# పనిచేస్తా

.. 14లో

- కేసీఆర్‌ను కాపాడుకుంటే.. మిమ్ముల్ని మేం కాపాడుకుంటాం
- మళ్లీ గెలిపిస్తే నగరానికి కంపెనీలను తీసుకువస్తాం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- నా కోసం పని చేస్తే మీ కోసం రక్తం ధారపోస్తా
- దేవున్ని మేం గుండెల్లో పెట్టుకుంటాం.. వాళ్లు రాజకీయాలకు వాడుకుంటరు
- మంత్రి గంగుల కమలాకర్
- తెచ్చుకున్న రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత యువతదే
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- నగరంలో అట్టహాసంగా యువగర్జన
- తరలివచ్చిన వేలాది మంది యువకులు

'రానున్న ఎన్నికల గురించి మేం ఆలోచించడం లేదు.. భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్నాం. ఆ దిశగానే మేం పని చేస్తాం' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ నియోజకవర్గంలో వివిధ సమావేశాలు, కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మధ్యాహ్నం పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన మహిళల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. సాయంత్రం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే మైదానంలో జరిగిన యువగర్జన సభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సభకు వేలాది మంది యువకులు తరలివచ్చి మంత్రి గంగులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ఆయన ప్రసంగించారు.

- కార్పొరేషన్, నవంబర్ 6

## 'బండి' నీ మాటలు నమ్మరు

మంత్రి గంగుల కమలాకర్

.. 2లో

## ప్రజా సంక్షేమానికి

# పట్టం గట్టాలి

.. 3లో



ఇల్లందకుంట : వాగొడ్డు రామన్న పల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా
- పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- జమ్మికుంటను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి

## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఆగం కావద్దు
- మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం .. 14లో

## అభివృద్ధిని చూసి ఓటెయండి

- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్
- కోహెడ మండలంలోని గ్రామాల్లో ప్రచారం
- పల్లెపల్లెలో ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన మహిళలు .. 10లో